

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 4 | నవంబర్ | 2025 | పేజీలు : 19




# కన్న పేగు కోసం తల్లడిల్లిన తల్లిదండ్రులు

వైద్యం కోసం అర్ధరాత్రి వాగు దాటిన వైనం



ములుగు ప్రతినిధి, నవంబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం మండలం కొండా యిలో కన్న పేగు కోసం తల్లిదండ్రులు తల్లడిన హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెంది న మాధరి శేఖర్ దంపతుల ఆరేళ్ల

మిగతా 2లో..

# నేటి నుంచి బుగులోని జాతర షురూ

ఐదు రోజుల పాటు

అంగరంగ వైభవంగా ఉత్సవాలు

ప్రకృతి ఒడిలో కొలువుదీరిన వెంకటేశ్వరస్వామి

ప్రభబండ్ల ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణ

వేలాది మంది భక్తుల రాకతో

దేవస్థాన ప్రాంగణం సందడి



రేగొండ, నవంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఆపద్బాంధవుడిగా.. ఆపదలో భక్తులకు అండగా నిలుస్తూ, ఆరాధనకు నిలయమై ఉన్న శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి(మంగళ వారం) నుండి అంగరంగ వైభవంగా షురూ కానున్నాయి. రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని గుట్టలపై, ప్రకృతి అందాల నడుమ కొలువుదీరి, కోరిన కోరికలు తీర్చే దేవుడిగా పేరుగాంచిన బుగులోని వెంకన్న దర్శనార్థం రాష్ట్రవ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. భక్తుల గుండెల్లో భక్తి

మిగతా 2లో..

## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి కి గోదావరి జలంతో అభిషేకం



3 లో




2 లో

## ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకోండి

ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబా

## కోటగుళ్లలో ఘనంగా కార్తిక సోమవార పూజలు



రుద్రాభిషేకంలో పాల్గొన్న భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు

స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేసిన భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ గౌడ్

రెండవ సోమవారం ఆలయంలో భక్తుల సందడి

దీప దానాలు చేసి పూజలు నిర్వహించిన మహిళలు

7 లో



## కన్న పేగు కోసం

# తల్లడిల్లిన తల్లిదండ్రులు

మొదటి పేజీ తరువాయి..

పాపకు అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి దొడ్ల-మల్యాల మధ్య ప్రవహిస్తున్న జంపన్న వాగును భుజాలపై ఇద్దరు పిల్లలను ఎత్తుకొని దాటారు. వాగు ఉద్ధృతంగా ఉండగా ప్రాణాలను సాహసంగా పెట్టి పాపను ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినప్పటికీ, అక్కడ డాక్టర్లు లేకపోవడంతో బలవంతంగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటన గ్రామస్థుల్లో కలకలం రేపింది. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవల అందుబాటు లోపంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆసుపత్రిలో డాక్టర్లు లేకపోతే మా పరిస్థితి ఏంటి? అని ప్రశ్నిస్తున్నారు. గ్రామస్తులు వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. ప్రస్తుతం పాప పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

## జిల్లా మత్స్య సొసైటీ కార్యవర్గ సమావేశం

### ఉపాధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యుడు ఎన్నిక





ములుగు, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : జిల్లా కేంద్రంలోని ముది రాజ్ సంఘం కమ్యూనిటీ హాల్లో సోమవారం జిల్లా మత్స్య సొసైటీ అధ్యక్షుడు సాధు రఘు ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్లతో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాధు శంకర్ను జిల్లా మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడిగా, ఏటూరునాగారం మత్స్య సొసైటీ అధ్యక్షుడు చిటమట రఘును సొసైటీ కోఆప్షన్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు సాధు రఘు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు అలువాల ఐలయ్య, దండబోయిన రఘుపతి, సాదం రవి, ఎలా శ్రీకాంత్, తీగల వీరన్న, మాటూరి నాగేంద్రబాబు, మేకలబోయిన సాంబశివరావు, కర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### శివనగర్ వరద ప్రాంతాలను సందర్శించిన మేయర్, కమిషనర్

#### సమస్యలు వివరించిన మాజీ కార్పొరేటర్ శామంతుల ఉష శ్రీనివాస్



వరంగల్ లీగల్: నవంబర్ 3: మేజర్ న్యూస్ (సూర్య): శివనగర్ వరద ముంపు ప్రాంతాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజపాయ్ సోమవారం సందర్శించారు.ఈ క్రమంలో స్థానికులు, మాజీ కార్పొరేటర్ శామంతుల ఉష శ్రీనివాస్ ముంపుకు గురైన శివనగర్ ప్రాంతాలను మేయర్ కమిషనర్ కు వివరించారు.ఈ క్రమంలో మేయర్ కమిషనర్ స్థానికులను,వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు.సమస్యల పరిష్కారానికి తగిన చర్యలకై అధికారులకు సూచిస్తూ భవిష్యత్తులో తుఫాన్ వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే వరద, ముంపుకు ప్రాంతాలు గురికాకుండా వరద రాకుండా, అండర్ డ్రైనేజీ డక్ట్ కు కాలువలను అనుసందిస్తామని మేయర్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి బుగులోని జాతర షురూ

మొదటి పేజీ తరువాయి..

జ్యోతులు వెలిగిస్తూ బుగులోని జాతర ప్రజల పండుగగా మారనుంది. భక్తుల ప్రతి అడుగులో గోవిందా గోవిందా.. నామస్మరణంతో జాతర ప్రాంగణం మార్మోగనుంది.

**భక్తి స్రవంతి వైభవోత్సవాల అంబరమంతా**

ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగే ఈ జాతరలో భక్తి, ఆనందం, సేవా కార్యక్రమాలు ఒకే వేదికపై కలసి భక్తి స్రవంతిగా ప్రవహిస్తూ.. వైభవంగా ఉత్సవాలు అంబరానంటనున్నాయి. జాతరలో గుర్రం, మేక, ఏనుగు ప్రభబండ్ల ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

**రెండో తిరుపతిగా బుగులోని ఖ్యాతి**

శ్రీ వెంకటేశ్వరస్వామి సతీసమేతంగా తిరుమలగిరి శివారులోని గుట్టలపై సేదతీరారని పురాణగాథ చెబుతుంది.అప్పటి నుంచి ఈ ప్రాంతాన్ని రెండో తిరుపతిగా ప్రజలు ఆరాధిస్తున్నారు. మహిళలు పాటలు పాడుతూ వడ్లు దంచిన శబ్దానికి భయపడి (బుగులు) గుట్టపైకి వెళ్లిన స్వామివారు అక్కడే



వెలిసారని, అందుకే బుగులోని వెంకటేశ్వరస్వామిగా ప్రసిద్ధి పొందారని భక్తులు చెబుతుంటారు.

**ఎంఎల్ఏ చొరవతో జాతర అభివృద్ధి పనులు**

భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు చొరవ తీసుకొని సుమారు రూ.2 కోట్లతో జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పరిసరాల్లో పలు అభివృద్ధి పనులు తలపెట్టారు. మెట్ల విస్తరణ, కోనేరు, బావి మరమ్మత్తులు, స్వామి కళ్యాణం కొరకు షెడ్డు, విద్యుద్దీపాలు, రోడ్ల విస్తరణ వంటి పనులు చేపడుతూ భక్తుల రాక సులభతరం చేస్తున్నారు.

**భక్తి భావనలో బ్రహ్మోత్సవ క్రమం..**

– 4వ తేదీ (మంగళవారం): స్వామివారి కళ్యాణం, కొండపైకి చేర్పుట– 5వ తేదీ (బుధవారం): దైవ దర్శనం, ఏనుగు, గుర్రం వాహనముల ఊరేగింపు– 6వ తేదీ (గురువారం): స్వామివారికి అభిషేకం, దైవ దర్శనములు – 7వ




తేదీ (శుక్రవారం): నిత్య పూజలు, మొక్కుబడుల చెల్లింపు– 8వ తేదీ (శనివారం): నిత్య పూజలు, సాయంత్రం స్వామివారిని గుట్ట కిందకి దింపి జాతర ముగింపు

**భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ**

భక్తులకు తాగునీరు, విద్యుత్, వైద్య బృందం, పార్కింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా జాతర కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుంది. జాతర చైర్మన్ గంగుల రమణా రెడ్డి, ఈవో బిళ్ళ శ్రీనివాస్ పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి.పరకాల, భూపాలపల్లి దిశల నుంచి ఆర్టీసీ బస్సులు ప్రత్యేక సర్వీసులు నడుపనున్నాయి.

**ప్రజల పండుగలా మారే బుగులోని జాతర**

జాతర సందర్భంగా అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తనున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు భక్తులు వాహనాల ద్వారా తరలి వస్తూ ఈ జాతరను నిజమైన భక్తి ఉత్సాహ సామరస్య పర్వంగా జరుపుకోనున్నారు.



# ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకోండి

### ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబా

వరంగల్ లీగల్ :నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) నవంబర్ 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని వరంగల్ జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి. వి బి నిర్మల గీతాంబా అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ సమావేశ మందిరంలో సోమవారం బీమా సంస్థల అధికారులకు, చిట్ఫండ్, బ్యాంకు అధికారులకు, న్యాయవాదులకు వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు నవంబర్ 15 న (శనివారం) ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ ,కుటుంబ తగాదా కేసులు, మోటారు ప్రమాద బీమా కేసుల, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లో ఉన్న తమ కేసులను అధిక





సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టు లలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాల లో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని, ఇన్సూరెన్స్, బ్యాంక్, చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల సందేహాలను నివృత్తి చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూ టర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం సాయి కుమార్, ఇతర న్యాయమూర్తులు, పోలీస్ ఉన్నతాధికారులు కలకోట గిరి కుమార్, నరసయ్య, రవీందర్ రెడ్డి, యస్.వెంకటేష్ ఇతర పోలీసు, ఎక్సైజ్ అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కాళేశ్వర క్షేత్రం

కాళేశ్వరం నవంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం త్రయోదశి రెండవ సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. తెలంగాణ మహారాష్ట్ర చత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు కాళేశ్వరం క్షేత్రానికి తరలివచ్చారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి





గోదావరి నది మాతకు దీపారాధన పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంకు చేరుకొని స్వామివారికి అభిషేకం శుభానంద దేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు ఉసిరి చెట్టు కింద లక్ష వత్తుల దీపాలు వెలిగించారు. భక్తులకు అనుగుణంగా దేవస్థానం వారు ఉచిత ప్రసాదల వితరణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు భక్తుల తో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.





## ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 03 మేజర్ న్యూస్: ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణికి వచ్చిన 44 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యతని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారుకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ అజాగ్రత్తతో నడపడంతో ఇంటిలోకి దూసుకెళ్లిన గ్రానైట్ లారీ

### మహిళ మృతి ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్



తొర్రూర్ నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళుతున్న గ్రానైట్ లారీ, డ్రైవర్ అజాగ్రత్తతో అతివేగంగా నడపడంతో మడూరు గ్రామం ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన ఉన్న ఇంటిలోకి దూసుకుపోవడంతో మహిళా మృతి చెందిన ఘటన మడూరు గ్రామంలో చోటుచేసుకుంది. తొర్రూరు మండల ఎస్సై గొల్లమూడి ఉపేందర్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. సోమవారం ఉదయం 6:40 నిమిషాలకు వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్ళు గ్రానైట్ లారీ నెంబర్ టీఎస్ జీరో టు యుఏ 0909 గ్రానైట్ లారీ డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా నడిపి మడూరు గ్రామంలో తాడూరి లక్ష్మి భర్త జోగారెడ్డి తన ఇంటి ముందు వాకిలి ఊడుస్తుండగా ఇంటి ముందున్న సెంట్రింగ్ బాక్సులకు లారీ గుద్దగా అట్టి సెంట్రింగ్ బాక్సులు మృతురాలు అయినా లక్ష్మీపై పడగా మెడకు పక్కటెముకులకు బలమైన దెబ్బలు తగలగా చికిత్స నిమిత్తము మృతురాలు తాడూరు లక్ష్మిని వరంగల్ గార్డియన్ హాస్పిటల్ కు అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం తరలించగా, చికిత్స పొందుతూ మధ్యాహ్నము 3:30 నిమిషములకు చనిపోయినట్టు డాక్టర్ తెలపడం జరిగిందని ఎస్సై అన్నారు .మృతురాలి బంధువు అయినా కర్రే నారాయణరెడ్డి ట/ానర్సింహారెడ్డి నాంచారి మడూరు అను అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి కి గోదావరి జలంతో అభిషేకం



కాళేశ్వరం నవంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం క్షేత్రంలో కాళేశ్వర ముక్షేత్ర స్వామికి కార్తీక మాసం పంచరత్నాల సందర్భంగా



గోదావరి జలంతో అభిషేకం నిర్వహించారు. వేదమంత్రాల తో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పంచరత్నాలలో భాగంగా మూడవరోజు త్రయోదశి సందర్భంగా గోదావరి మాతకు హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పారవశ్యం చెందారు.

## కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వత్రాలు



పరకాల, నవంబర్ 3, మేజర్ న్యూస్, పరకాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈనెల 5 బుధవారం రోజున సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 11 గం టలకు నిర్వహించే సామూ హిక శ్రీ సత్యనారాయణ స్వామి వత్రాల్లో పాల్గొనే భక్తులు వారి పేర్లను ఆలయ పురోహితుడు వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూజకు మంగళహారతి ప్లేటు, ఒక జాకట్ ముక్క, స్వామి వారి ప్రసాదం తీసుక రావాలని, పూజా సామాగ్రి ఆలయ కమిటీ అందచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

## నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి

## రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి

## మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి



హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి≈ సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి≈ సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని తెలిపారు. ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చి చేపలు పంపిణి ప్రారంభానికి ఈ వారంలో ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు.





## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ప్రతినిధి, నవంబర్3, మేజర్ న్యూస్ సూర్య : ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గారు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణికి 46 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 08, పెన్షన్ 05, ఇతర శాఖలకు సంబంధించిన20 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది పడకుండా వరి కొనుగోళ్లు చేపట్టాలి

### కలెక్టర్ దివాకర



ములుగు ప్రతినిధి, నవంబర్3, మేజర్ న్యూస్ సూర్య : వానాకాలం సీజన్లో రైతుల వద్ద నుంచి వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 184 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో మహిళా సంఘాల ద్వారా 59, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 99, రైతు ఉత్పాదక సంస్థల ద్వారా 8, గిరిజన సహకార సంస్థల ద్వారా 18 కేంద్రాలు నిర్వహించబడుతున్నాయన్నారు. కేంద్రాలకు తార్పలిన్ కవర్లు, తూర్పార యంత్రాలు, తూకం పరికరాలు, తేమ చూసే యంత్రాలు, పొట్టు తొలిచే యంత్రాలు, ఖాళీ బస్తాలు వంటి అవసరమైన సామగ్రి సరఫరా జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 28.600 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా జిల్లా టోల్ఫ్రీ నంబర్ 9347416178, పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ టోల్ఫ్రీ నంబర్లు 1800-425-00333 లలో సంప్రదించాలని సూచించారు.

# రైతులు అధైర్య పడొద్దు

## దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



పాలకుర్తి, నవంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య:మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో దెబ్బతిన్న వరి,పత్తి,టమాట పంటలను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు పని చేయాలన్నారు. వర్షాలకు దెబ్బ తిన్న పంటలను రైతు భరోసా అప్ ద్వారా పంట నష్ట నమోదు ను పక్కాగా చేయాలన్నారు. వీలైనంత త్వరగా పంట నష్టం నమోదు పూర్తి చేయాలని పేర్కొన్నారు. మళ్లీ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు కోత కి వచ్చిన దాన్యాన్ని త్వరగా కొనుగోలు కేంద్రాలకి తరలించాలన్నారు. పూర్తిగా తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు కాకుండా నేరుగా బాయిల్ మిల్లుకు తరలించాలని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు





# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి



రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి

నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి

మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరిసోమ వారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో(స్థానిక సంస్థలు) తో కలిసి పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు.చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు.చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్, శ్రీనివాస్ , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం ప్రక్రియను సమర్థవంతంగా పారదర్శకంగా నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: నష్టపరిహారం ప్రక్రియను సమర్థవంతంగా పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ మండలంలోని రామన్నపేట, ఖిలా వరంగల్ పరిధిలోని మల్లు



స్వరాజ్యం కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో, కాలనీలలో చేస్తున్న సర్వేను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కలెక్టర్ వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హత కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల



అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ పనులపై సర్వాయిపేట లో గ్రామసభ

పలిమెల నవంబర్ 03: మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సర్యాయ్ పేట గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులకు గుర్తింపు కోసం సోమవారం రోజున గ్రామసభను నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాబోయే సంవత్సరంలో చేయబోయే సమూహం మరియు వ్యక్తిగత పనులకు కోసం రైతులు పట్టాదారు పాస్ బుక్ మరియు జాబు కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని గ్రామసభ హాజరైన ప్రజలకు తెలపడం జరిగింది. గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇండ్లు మంజూరైన ఐదుగురు లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రం పంపిణీ చేయడం జరిగింది. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్, ఏపీఓ శ్రీకాంత్, టిఏ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి




## రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి

వరంగల్, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ సమీక్షించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేపలు, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని పేర్కొన్నారు. కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని తెలిపారు. ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో



ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఒక రిజర్వాయర్లు, 70 పెరినియల్ చెరువులు మరియు 635 సీజనల్ చెరువులలో కోటి 93 లక్షల చేప పిల్లల పంపిణీ విడుదల ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభిస్తున్నామని అన్నారు. సమావేశంలోజిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, సీనియర్ అసిస్టెంట్ రియాజ్ అహ్మద్ ఖాన్, అధికారులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

### రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 3 ,మేజర్ న్యూస్ : చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి



సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్ పాల్గొన్నారు. చేపల పం పిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని తెలిపారు. ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతిని ధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబం.దిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

# నెక్కొండలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్

నెక్కొండ నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య):శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని ,దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని నెక్కొండ ఎంఈఓ బి రవికుమార్ అన్నారు. చెకుముకి సైన్స్ సంబురాలు -2025 గోడ పత్రికలను సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక బాధ్యులు, మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్,పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. సమాజంలో విజ్ఞాన శాస్త్ర ప్రచారం కోసం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం అనే లక్ష్యంతో కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అని ఎంఈఓ కొనియాడారు.గత 36 సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, సైన్స్ లో ప్రావీణ్యతను పెంచడానికి ,శాస్త్రీయ ఆలోచనలు ,పరిశీలన శక్తిని, రేకెత్తించడానికి సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబురాలకు తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్ష విభాగం కూడా చేయూతనిచ్చి ప్రోత్సహిస్తుందని అన్నారు. మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 2002 నుండి నెక్కొండ మండలంలో 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు క్రమం తప్పకుండా సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహిస్తునామన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతగానో తోడ్పడుతుందని,ఈ నెల 7న పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందింప చేసుకోవడానికి చెకుముకి పత్రికను అందరూ తెప్పించుకొని చదవాలని కోరారు.



మండల కన్వీనర్,జిల్లా కోశాధికారి పాక శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన ,పరిశీలన పరిశోధన శక్తి, ఆసక్తిని పెంపొందించుకోవడం, ఫలితాలను రాబట్టడం, మూఢనమ్మకాలు శాస్త్రీయ భావనలను తొలగించుకోవడం కోసం జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదని అన్నారు. సమాజంలో నేడు పేరుకపోయినటువంటి మూఢనమ్మకాలను పారద్రోలడానికి జన విజ్ఞాన వేదిక కంకణం కట్టుకొని నిబద్ధతతో పని చేస్తున్నదని తెలిపారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21న , జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 13 14 తేదీలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో 8,9,10 వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని పరీక్ష రాయవలసి ఉంటుందన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే పాక శ్రీనివాస్ 9491820895 నెంబర్ లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ కార్తీక్ సిఆర్పిలు రమేష్ శ్రీనివాసచారి కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ఇన్ ఫిల్టర్ రేషన్ బావుల పూడికతీత

తాడ్వాయి నవంబర్ 03మేజర్ న్యూస్ సూర్య : వచ్చే యేడాది జనవరి 28 నుంచి జరిగే మహా జాతరను పునస్కరించుకొని ముందస్తుగా అధికారులు భక్తుల సౌకర్యార్థం లో భాగంగా మేడారం లోని జంపన్న వాగులో ఉన్న ఇన్ఫిల్టరేషన్ బావుల పూడికతీతను అధికారులు ప్రారంభించారు.గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ఆధునిక పద్ధతిలో పూడికతీత కోసం మోటార్లు ఉపయోగిస్తున్నారు. ఒకప్పుడు కార్మికులు బావి నీటిలో మునిగి ఇసుకను తీసేవారు. ఈసారి అలా కాకుండా మోటర్లతో నీటితోపాటు ఇసుకను కూడా



మోటార్లు బయటికి తీస్తున్నాయి.భక్తులకు నీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా చకాచకా ఇంజనీరింగ్ విభాగం అధికారి డి ఈ సదయ్య ఆధ్వర్యంలో పనులు ముమ్మారంగా చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ ఏఈ రాజా, నవీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా కార్తిక సోమవార పూజలు

### రుద్రాభిషేకంలో పాల్గొన్న భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు

### స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేసిన భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ గౌడ్

### రెండవ సోమవారం ఆలయంలో భక్తుల సందడి

### దీప దానాలు చేసి పూజలు నిర్వహించిన మహిళలు



గణపురం రూరల్ నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : కార్తీక మాసోత్సవాల్లో భాగంగా రెండవ సోమవారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, విజయ దంపతు లు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దీప దానాలు చేశారు. నాగేంద్రుని వద్ద ఉసిరి ,మారేడు మేడి తెల్లజిల్లేడు రావి చెట్ల వద్ద ఉసిరికాయలతో దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.







## పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి

తాడ్వాయి నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి అన్నారు. సోమవారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భ ముగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతన్నలు సద్వినియోగపరుచుకోవాలని, దళారులకు ధాన్యాన్ని విక్రయించ కుం డా ప్రభుత్వానికి ధాన్యాన్ని విక్రయించాలని, ప్రభుత్వం యొక్క సేవలను రైతన్నలు వినియోగించుకోవాలని ఈ ఖరీఫ్ సీజనుకు గాను రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోళ్ల డబ్బులు సకాలంలో జమ చేసే విధంగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది అని,కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ అని, రైతన్న సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అధికారుల దృష్టికి లేదా నా దృష్టికి తీసుకురావాలని కోరారు. అధికారులు కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండే చిన్న,చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.రబీ సీజన్లో గల సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా రైతన్న ఖాతాల్లో జమ చేస్తుంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 22 నెలల కాలంలో రైతన్నకు ఏకలకంలో 2 లక్షల పంట రుణమాఫీ చేసింది అని,గత ఖరీఫ్ సీజన్ యందు సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించింది.ఈ సంవత్సరంలో రైతు భరోసా ద్వారా ఎకరానికి రబీ సీజనుకు గాను 6000 రూపాయల పెట్టుబడి సాయం అందించిందని, భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి 12000/- రూపాయలు రైతులను, రైతు కూలీలను ఆదుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్,ఏపీఎం కిషన్,సీసీ మల్లు చారి,మాజీ సహకార సంఘ పాలకవర్గ సభ్యులు యాషాడపు మల్లయ్య,సుధాకర్ గ్రామ నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాడ్ రిలీఫ్ కిడ్స్ బ్లాంకెట్స్ అందజేసిన, లయన్స్ ఇంటర్నేషనల్

### ఏజెన్సీ ప్రాంతాలలో సేవ చేయడం అదృష్టం గా భావిస్తున్నాం

### లయన్స్ ఇంటర్నేషనల్ 320జ డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య

గోవిందరావుపేట, నవంబర్ 03:(మేజర్ న్యూస్ సూర్య): లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్,ఉమెన్ ఓరియంటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్లడ్ రిలీఫ్ సర్వీస్ ఆక్టివిటీ ద్వారా గత కొన్ని రోజులుగా అకాల వర్షాల వల్ల నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు 13 రకాల వస్తువులతో కూడిన ఒక కిట్ దాదాపు 1500 విలువచేసే కిట్ బ్యాగును ఒక బ్లాంకెట్ను సుమారు 200 కుటుంబాలకు అందజేయబడినది చల్వాయి, గోవిందరావుపేట్, పస్రా ఇతర గ్రామాల ప్రజలకు సర్వీస్ ఆక్టివిటీ కింద ఈ యొక్క కిట్ బ్యాక్, బ్లాంకెట్ను లయన్స్ ఇంటర్నేషనల్ 320జ డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్





ఆర్య చేతుల మీదుగా పంపిణీ చేయబడినది. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ ఎక్కడో చికాగో పట్టణంలో ప్రారంభమైన లయన్స్ సేవా సంస్థలు ఈరోజు మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలియజేశారు.లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ అవసరార్థులను ఆదుకోవడంలో ముందుంటుందని అన్నారు. అకాల వర్షాల వరదల వల్ల ఇబ్బంది పడుతున్న పేద ప్రజలను ఎల్ సి ఐ ఎఫ్ ద్వారా ఈ



నిత్యవసర సరుకుల కిట్ను, బ్లాంకెట్ను అందజేస్తున్నామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ డా.చంద్రశేఖర్ ఆర్య, ఎస్ వి డి జీ.పుట్ట హరికిషన్ రెడ్డి,జిల్లా కేబినెట్ సెక్రటరీ ఎల్ఎన్ రేణికుంట్ల ప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ఎన్.మార్గం ప్రభాకర్,అదనపు క్యాబినెట్ సెక్రటరీ లయన్ దండే ప్రవీణ్ కుమార్, ఆర్ సీ ఎం.పద్మజ, జడ్ సీ.రంగారావు,జడ్ సీ ఆర్.వనజ, వర్ధన్నపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు,లయన్ సునీల్, ములుగు లయన్స్ సభ్యులు,వర్డ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

# పారదర్శకంగా నిర్వహించాలి

**- మంత్రి వాకాటి శ్రీహరి**

**- నవంబర్ 20 నాటికి చేప పిల్లల విడుదల పూర్తి చేయాలని ఆదేశాలు**

**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ దివాకర**




ములుగు ప్రతినిధి, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి పిలుపునిచ్చారు. సోమవారం మత్స్యశాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనలైజేషన్, పర్యవేక్షణ అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ వంటి అంశాలపై సమీక్షించారు. ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., మత్స్యశాఖ అధికారి తోడేటి సల్మాన్ పాల్గొన్నారు. మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 122.22కోట్ల వ్యయంతో 83కోట్ల చేప పిల్లలు, 10కోట్ల రొయ్య పిల్లలను 26,357 నీటి వనరుల్లో పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. ఇప్పటికే చేప పిల్లల పంపిణీ ఆలస్యమైందని. నవంబర్ 20 నాటికి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని పేర్కొన్నారు. చేపల పంపిణీ కార్యక్రమంలో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చేప పిల్లల విడుదల వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం నీటి వనరుల్లో చేప పిల్లలను విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయాలకతీతంగా, ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో మత్స్యశాఖతో పాటు నీటి పారుదల, వ్యవసాయ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని మంత్రి వాకాటి శ్రీహరి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని రెండు రిజర్వాయర్లు, ఎనిమిది పెరినియల్ చెరువులు, 478 సీజనల్ చెరువులలో ఒక కోటి యాభై ఐదు లక్షల చేప పిల్లలను అక్టోబర్ 6 నుంచి విడుదల చేస్తున్నామని తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంజీఎం సూపరిండెంట్



వరంగల్, నవంబర్ 3,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన డా. పి.హరీష్ చంద్రా రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# వరద బాధితులను ఆదుకుంటాం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ , నవంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: సోమవారంహనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, భగీరథ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ , బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటు చేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు, బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను





అభినందించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ కలెక్టర్ టీఎన్జీవో, టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడం తో వెంటనే ఉద్యోగులు మనస్ఫూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఇంత చక్కటి కార్యక్రమంలో ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం హర్షనీయమని కలెక్టర్ అన్నారు. వారికి ఉద్యోగ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డి ఆర్ డి ఓ పిడి మేన శ్రీనివాస్, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావూసింగ్,ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి , ఎంపిడిఓ ల సంఘం కూతురు శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ కలెక్టర్ సత్య శారద**

**తుఫాన్ వలన నష్టపోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్**

రాయపర్తి నవంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొండూరు గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారంఅధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ సదుపాయం, బరువులు కొలిచే యంత్రాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు రైతులు ధాన్యం విక్రయానికి వచ్చే సమయంలో తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు కొండూరు,ఉకల్ గ్రామాల్లో నష్టం వాటిల్లిన వరి పంటలను పరిశీలించిన కలెక్టర్ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రాయపర్తి మండలంలోని కొండూరు, ఉకల్ గ్రామాల్లో రైతుల వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగాపంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకొంటుందని తెలిపారు. పంట నష్టంపై నిజమైన అంచనాలు





వేయడానికి వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రైతులకు సాయం అందించే దిశగా పంటనష్టం వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం తప్పక అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం కొండూరు దుర్గా దేవాలయం వద్ద గల కాజ్వే, ఉకల్ ఊర చెరువు కాజ్వే లను పరిశీలించారు. ప్రతి మండలంలో చెరువులలో నీటి సామర్థ్యం, నీటి ఇన్ అవుట్ ఫ్లో ఆధారంగా ప్రజల రాకపోకలకు కాజ్వే ల వద్ద అంతరాయం కలుగకుండా కాజ్ వే, బ్రిడ్జిల ఏర్పాటుకు ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద ఎఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి వీరభద్రం, ఇరిగేషన్ ఏఈ బాలదాసు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్ కై తహసిల్దార్ కు వినతి



### బీసీ జేఏసీ మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్

టేకుమట్ల నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేసినట్లు బీసీ జేఏసీ మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం టేకుమట్ల తహసిల్దార్ కార్యాలయంలో బీసీ జేఏసీ మండల కన్వీనర్ నెలల రామకృష్ణ గౌడ్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల కోఆర్డినేటర్ దాసరపు భాస్కర్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆకినపల్లి శ్యామ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కే విజయలక్ష్మి కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసుద్దేశంతో, కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి ఉండి గత ఏడు నెలలుగా రిజర్వేషన్ బిల్లును శాసనసభలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించారని, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్ అమలకై చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. కాబోయే సీతాకాల పార్లమెంటు సమావేశాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు కట్టుబడి ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మామిండ్ల ఎల్ల స్వామి, విశ్వకర్మ యువజన నాయకులు ఆకోజు దేవేందర్, బందెల శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మేడిపల్లి నరేష్, బొడ్డు సదానందం, ఆయా కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

జఫర్ గడ్, నవంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో సోమవారం చికిత్స పొందుతూ అంగడి పోచమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని పిఏసిఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్ రావు పరామర్శించి పోచమ్మ పార్థివ దేహం పై పూలమాలేసి నివాళులర్పించి దహన సంస్కారాల కోసం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తనవంతుగా చేయూ తనిచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ గార్లపాటి నీరజ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా పతినిధులు గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





## చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

గణపురం రూరల్ నవంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: పరశురాం పల్లిగ్రామ గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నబోయిన దేవేందర్ శిరీష ల ఏకైక పుత్రిక ఐరేంద్రి మొదటి పుట్టినరోజు వేడుకల్లో బి అర్ స్ నాయకులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతేకర్ణాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలు సాని లక్ష్మీ నరసింహారావు నాయకులు ఉడుత సాంబయ్య చెన్నబోయిన రాజు ఉడుత ప్రసాద్ ఇట్ట బోయిన బాలరాజు శ్రీరాముల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగల ముఠా అరెస్ట్

### పరకాల సిఐ క్రాంతి కుమార్

పరకాల, నవంబర్ 3, మేజర్ న్యూస్, మహిళ దొంగల ముఠా సభ్యుల ను సోమవారం అరెస్ట్ చేసినట్లు పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. సిఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకరాం పరకాల పట్టణానికి చెందిన రవ్య కావ్య ఆదివారం హనుమకొండ కు వెళ్లడానికి పరకాల బస్ స్టాండ్ కు చేరుకొని బస్ కోసం ఎదురు చూస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆమె బ్యాగ్ లోని పర్సు, మొబైల్ ఫోను చోరి చేసినట్లు తెలిపారు. సిఐ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు పెట్రోలింగ్ నిర్వహి స్తుండగా ఐదుగురు మహిళలు అనుమానాస్పదంగా కనిపించి పారి పోయే ప్రయత్నం చేసినట్లు చెప్పారు. వారిని అదుపులోకి తీసుకోని విచారించగా పట్నాల పూలమ్మ, నాగమణి, నాగమల్లి, సాయి కుమా రి, దేవిలు చోరి చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. వారి నుండి 4560 రూపాయలు, ఒక రెడ్ మి ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన వారు పై కైకలూరు, దేందలూరు, చల్లపల్లి, భద్రాచలం టౌన్, ఆశ్వరావుపేట, గూడూరు టౌన్, నూజివీడు, విజయనగరం, సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు ఉన్నాయని సిఐ క్రాంతి కుమార్ తెలిపారు.

# ఇప్పలగూడెం విఆర్ కె పురం ఉచిత వైద్య శిబిరం

### మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్

వెంకటాపురం నూగూరు నవంబర్ 3 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ . గోపాలరావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిరా. సోమవారం వెంకటాపురంలో క్షయ రహిత సమాజ నిర్మాణం భాగంగా అనుమానిత క్షయ నిర్ధారణ పరీక్షలు సిహెచ్ సి జరిగి నవి క్షయ గురించి రెండు వారాల మించి దగ్గు ఉన్న వారిని సాయంత్రం పూట జరం రావటం.ఆకలి తగ్గటం. చాతి నొప్పి. బరువు తగ్గటం. తెమడలో





రక్తం పడటం వంటివారిని నిర్ధారణ పరీక్షల కొరకు వెంకటాపురంలో ఏ సి ఎఫ్ క్యాంపులో 59 మంది తెమడను సేకరించడం జరిగింది సబ్ సెంటర్ పరిధిలో గ్రామాలలోఇప్పలగూడెం వి ఆర్ కె పురంమాతా శిశు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిర్వహించడం జరిగిందిగర్భవతులను. బాలింతలను. రక్తపోటు. మధుమేహం. పరీక్షించడం జరిగింది పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయించాలని తల్లులకు తెలిపారు. మధుమేహం రక్తపోటు వారికి నెలవారి మందులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ ఏకమ్మ. హెచ్ ఇ ఓ కోటిరెడ్డి .స్టాఫ్ నర్స్ స్వప్న ఏ ఎన్ ఎం విమల హెల్త్ అసిస్టెంట్స్ రాజేష్. ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది





## 42 శాతం బీసీ రిజర్వేషన్‌లను తొమ్మిదవ

# షెడ్యూల్లో చేర్చి అమలుపరచాలి

- బీసీ ,ఎస్సీ ,ఎస్టీ జేఏసీ హనుమకొండ జిల్లా కన్వీనర్ మైదం రవి
- ఆత్మకూరు యాదవ సంఘం అధ్యక్షులు మిరియాల కుమార్
- హనుమకొండ జిల్లా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్
- బీసీ ఎస్సీ ఎస్టీ హనుమకొండ జిల్లా నాయకులు ఎస్.కె సలీం పాషా



ఆత్మకూరు నవంబరు 03, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర రథసారదులు, జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి, డాక్టర్ విశారదన్ మహరాజ్ ల ఆదేశాల మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం మండల తహసీల్దారు కు 42 శాతం బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చి ఈ శీతాకాల సమావేశాల్లో బిల్లు పాస్ చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మైదం రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్. 3 మరియు 4 ద్వారా మార్చి 2025 లో విద్యా, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థ ఎన్నిక ల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది .ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి 9 వ షెడ్యూల్ అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్స్ లో ఉపవర్గీకరణ సబ్ క్యాటరైజేషన్ చేయాలి. అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు..ఆత్మకూరు మండలం యాదవ సంఘం అధ్యక్షులు మిర్యాల కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల ఖర్చు చేస్తామని ప్రకటించిన, మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్ల మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలాగే ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం 40 వేల కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరం లోగా ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు..ప్రజా సంఘాల జేఏసీ హనుమకొండ జిల్లా చైర్మన్ మాదాసిసురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలాల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ ఎస్టీ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలు తగు ప్రాతినిధ్యం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ హనుమకొండ జిల్లా నాయకులు ఎస్కే సలీం పాషా ధర్మ సమజ్ పార్టీ మండలాధ్యక్షులు బాగాజీ రజినీకాంత్ మండల నాయకులు మాదాసి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న సీఐ రాజకుమార్

- 130 మంది విద్యార్థులకు 35 వేల రూపాయల విలువైన షూస్ పంపిణీ
- చెప్పులు లేని చిన్నారులను చూసి చలించిన ఖాకి హృదయం
- హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు , స్థానికులు

మరిపెడ,నవంబర్ 3,మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డు కావద్దని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఆత్మగౌరవంతో ఎదగాలని మరిపెడ సిఐ రాజకుమార్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 130 మంది పేద విద్యార్థులకు 35 వేల రూపాయల సొంత ఖర్చుతో బూట్ల జతలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రోజు మాదిరిగానే గ్రౌండ్ కు వెళ్లి వస్తుండగా ఒక విద్యార్థిని కోతులు తరుముతుండగా అడ్డుకున్నానని,ఆ విద్యార్థిని ఆపి ప్రశ్నిస్తే పాఠశాల పేరు కూడా సరిగా చెప్పలేకపోతూ ఉండడం,నీట్ గా డ్రెస్ వేసుకున్న కాళ్లకు చెప్పులు లేక పరిగెత్తడానికి ఇబ్బంది పడడం గమనించానని,ఆ విద్యార్థిని తన వాహనంలో ఎక్కించుకొని పాఠశాలలో వద్ద వదిలిపెట్టగా క్లాస్ కి వెళ్ళాడని,ఆ సందర్భంలో అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు కొందరికి సరిగా చెప్పులు లేనట్లు గమనించడం జరిగిందని,వెంటనే పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడడి,ఆ పాఠశాలలో రెండవ తరగతి చదువుకుంటున్న లక్ష్మయ్య అనే ఆ విద్యార్థితో పాటుగా అక్కడ చదువుకుంటున్న 130 మంది విద్యార్థులకు సొంత ఖర్చుతో 35 వేల రూపాయల విలువైన బూట్ల జతలు ఇప్పించడం జరిగిందని,తన వంతు కర్తవ్యంగా సమాజానికి తిరిగి ఎంతో కొంత చేయూతనివ్వడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా కొత్త బూట్ల జతలు అందుకున్న విద్యార్థులు మురిసిపోతూ చప్పట్లతో సీఐ రాజకుమార్ కు కృతజ్ఞతలు తెలుపగా,పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సిఐ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, సందీప్,మహేష్,సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ వాల్య, కానిస్టేబుల్ శ్రీనివాస్,గన్మెన్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



భీమదేవరపల్లి, నవంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ సూచించారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ, వంగర, మాణిక్యాపూర్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యం రూ.2389, కామన్ గ్రేడ్ వరి ధాన్యం రూ.2369 ప్రభుత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, ఎంపీడీవో వీరేశం, డైరెక్టర్లు మొండయ్య, వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, శంకర్, ఒల్లాల రమేష్, జక్కుల అనిల్, పోగుల శ్రీకాంత్, ఏఈఓ లు కమల్ హాసన్, నాగరాజు, సుమలత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సదానందం, అశోక్, కర్ణాకర్, అధ్యక్షురాలు షబానా పాల్గొన్నారు.

# దేవదేవుడికి అర్చక స్వాములచే మహా రుద్రాభిషేకం

- శివ కేశవులకు ఆకాశ దీపోత్సవం





కాజీపేట నవంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య) హన్మకొండ జిల్లా కాజీపేట మండలంలోని మడికొండ గ్రామంలో మెట్టుగుట్టపై స్వయంభూగా వెలసి దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి అక్టోబర్ 22 నుంచి నవంబర్ 20వ తేదీ వరకు నిర్వహించబడుతున్న కార్తీక మాస ఉత్సవంలో భాగంగా కార్తీక మాసంలో రెండవ సోమవారం సందర్భంగా అర్చక స్వాములచే శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి మహా రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ మహా రుద్రాభిషేకంలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో పోటీపడ్డారు. వారి అందరికీ కూడా గోత్ర నామాలతో అర్చనలు చేసి, ఫల రసాలతో, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహింపజేసి స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం ప్రదోషకాలంలో శివకేశవులకు వైభవంగా ఆకాశ దీపోత్సవం నిర్వహించి శివాలయంలో శ్రీ స్వామివారి ప్రదోషకాల ఫల పంచాం వృధాలతో సుఖంధరవ్యాలతో మహా రుద్రాభిషేకం, లక్ష తులసీ దళార్చన, రుద్రాభిషేకం, నీరాజనం, మంత్రపుష్పం, నక్షత్ర హరతి, చతుర్వేద స్వస్తి, రాజో పచార పూజలు, పవళింపు సేవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు దేవదేవుని ఆశీస్సుల కొరకు వచ్చిన ముత్తైదువులకు వాయినాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్ సునీత, సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు రాగిచెడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ వార్లచేత నిర్వహించగా ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దేవదేవుడు కృపకు పాత్రులు అయ్యారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్**



లింగాలఘణపురం నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా తూఫాన్ వలన ఎడ తెరిపి లేని వర్షల కురిసి మండలం లో వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి, పంటలకు నష్టం జరిగిందని ఈ రోజు లింగాలఘణపురం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో మొంత తుఫాన్ భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని స్థానిక ఎమ్మార్వో కార్యలయం డిటి షాకీర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నష్టపోయిన ప్రతి ఎకరానికి యాభై వెయ్యిల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని,నరేంద్ర మోదీ పేద ప్రజలు రైతన్నల కోసం ఫసల్ భీమా యోజన పథకాన్ని తీసుకోచ్చారు కానీ ఇప్పటి వరకు తెలంగాణ లో అమలు పరచలేదు కాబట్టి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ అమలు చేయాలి అని రైతుల తరపున డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వల్లల వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు గొరిగె సంపత్, ప్రధాన కార్యదర్శి లు, సందీప్, గణేష్, నాయకులు వీరాస్వామి, కేమిడి సందీప్, కార్తీక్,సాయి కుమార్, నవీన్, ఆకుల రవి,విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి





పరకాల, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవలే మృతిచెందగా సోమవారం హైదరాబాద్ లోని వారి స్వగృహంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జాక్,42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధన సమితి

# ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత



కేసముద్రం,నవంబర్ 3: బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాలు ,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల 9వ షెడ్యూల్ చేర్చు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా సోమవారం బీసీ జాక్ ,42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ప్రతినిధులు కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జాక్ చైర్మన్ కొలిపాక వెంకన్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం తరపున మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ మూడు, నాలుగు ద్వారా మార్చి 2025లో విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఆమోదించిందని, ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడిందని, గత ఏడు నెలలుగా కేంద్ర ప్రభుత్వం వద్ద 9వ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్ లో పెట్టినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని 42 రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా బీసీ జాక్ చైర్మన్ కొలిపాక వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన చేశారు.వీటితో పాటుగా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వాటికి సంబంధించిన నిధులు సైతం కేటాయించాలని, నామినేటెడ్ పోస్టుల్లో, కమిషన్లు ,బోర్డుల్లో,సలహా మండలాల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని కొలిపాక వెంకన్న డిమాండ్ చేశారు .ఇది సామాజిక న్యాయం, సమాన అవకాశాలకు ,తగు ప్రాతినిధ్యం, రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణమని మేము గట్టిగా నమ్ముతు న్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, కంచ వెంకన్న ,శీలం సత్య నారాయణ , సామల వెంకటేశ్వర్లు, రామడుగు శ్రీనివాస్ సామల రమేష్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తాత్కాలిక బోధకులు, ఆయా పోస్టుల మంజూరు

**- మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి**



కేసముద్రం,నవంబర్ 3: కేసముద్రం మండలంలో పూర్వ ప్రాథమిక తరగతులు నడుస్తున్న కల్వల,బోడగుట్ట తండ ప్రాథమిక పాఠశాలలకు ప్రతి పాఠశాలకు ఒక బోధకులు,ఒక ఆయా పోస్టుల చొప్పున మొత్తం 4 తాత్కాలిక పోస్టులు మంజూరు చేస్తూ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి దక్షిణామూర్తి ఆదేశాలు జారీ చేసినట్లు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ఓ ప్రకటనలో తెలిపారు.ప్రీ ప్రైమరీ తరగతుల బోధకుల అర్హతలు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన విద్యతో పాటు బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని,ఆయా పోస్టుకు కనీస విద్యార్హత 7వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని,స్థానిక నివాసులకు ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వబడునని, గౌరవ వేతనం బోధకులకు నెలకు రూ.8 వేలు, ఆయా కు నెలకు రూ.6 వేల చొప్పున చెల్లించబడు తుందని ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను 07.11.2025 శుక్రవారం రోజు లోగా కేసముద్రం మండల విద్యావనరుల కేంద్రం లోసమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు.

# పశు వైద్యుల నిర్లక్ష్యంతో గేదె దున్న మృతి

**- బాధిత రైతు బచ్చలి సోమయ్య**

తొర్రూర్ నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక మండల కేంద్రం కానాపురం గ్రామానికి చెందిన బచ్చలి సోమయ్య గేదె దున్న వ్యాధి బారిన పడడంతో సోమారం గ్రామ పశు వైద్యశాలకు తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్లు అందుబాటులో లేరని తెలపడంతో తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలకు తరలించారు. అక్కడ డాక్టరు మాది సర్వీస్ ఏరియా కాదని గేదె దున్నకు ట్రీట్మెంట్ చేయడం కుదరదని చెప్పడంతో గంటల తరబడి నిరీక్షించడంతో గేదె దున్న మృతి చెందిందని బాధిత రైతు తెలుపడం జరిగింది. సీజన్ వ్యాధుల పట్ల గ్రామాలలో పశువులకు టీకాలు వేసి వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించవలసిన డాక్టర్లు గ్రామాల వైపు కూడా తొంగి చూడకుండా, ఉండేదే కాకుండా పశువుల అనారోగ్యానికి గురై పశు వైద్యశాలకు రైతులు తీసుకువచ్చినా కూడా వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించడం ఏంటని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వీరి నిర్లక్ష్యం మూలంగా 20వేల రూపాయల ఖరీదైన గేదె దున్న చనిపోయిందని మనస్థాపన చెందాడు నాలాంటి ఇబ్బంది ఏ రైతుకు రాకూడదని కన్నీరు మున్నీరు అయ్యారు. కావున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాల వైద్యాధికారుల నిర్లక్ష్యం పై విచారణ చేపట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తనకు ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని బాధ్యత రైతు కోరుతున్నాడు.



# నేడే ఆత్మకూరులో ఉచిత వైద్య శిబిరం

ఆత్మకూరు నవంబరు 03, మెజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజల అందరికీ అజర హాస్పిటల్స్ వారిచే ఉచిత వైద్య శిబిరం. మంగళవారంరోజున ఉదయం 8:00గం నుంచి మధ్యాహ్నం 2:00మ గం వరకు ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ కార్డియాలజీ బి పి షుగర్ మరియు ఈసీజీ పరీక్షలు ఉచితంగా జరిపి మందులు ఇవ్వబడును. కావున ఈ సదావకాశాన్ని తప్పకుండా గ్రామ వాసులు వినియోగించుకోగలరని అజర హాస్పిటల్ సూచనలిలిఇప్పుడు మన అజర హాస్పిటల్లో కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ,యూరాలజీ,గైనకాలజీ, మరెన్నో సేవలు ఆరోగ్యశ్రీలో నిర్వహించబడును. అని తెలియజేస్తున్నారు. వివరములకు వినీల్ 8688319805 హిమగిరి 9391009726 ఫోన్ చేయండి.

# కొడకండ్ల మండలంలో కలెక్టర్ పర్యటన

- దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేయాలి
- పక్కాగ పంట నష్టం నమోదు
- ఐకెపి కొనుగోలు కేంద్రాల తనికి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్







కొడకండ్ల,నవంబర్ 3మేజర్ న్యూస్ (సూర్య) మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు.కొడకండ్ల మండలం నర్సింగ పురం, ఏడు నూతల, దెబ్బతిన్న వరి,పత్తి,పంటలను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. నష్టపోయిన రైతులను ఆదుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు పని చేయాలన్నారు.వర్షాలకు దెబ్బ తిన్న పంటలను రైతు భరోసా అప్ ద్వారా పంట నష్ట నమోదును పక్కాగా చేయాలన్నారు.వీలైనంత త్వరగా పంట నష్టం నమోదు పూర్తి కావలన్నారు మళ్ళీ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు... కోత కి వచ్చిన దాన్యాన్ని త్వరగా కొనుగోలు కేంద్రాలకి తరలించాలన్నారు. పూర్తిగా తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు కాకుండా..నేరుగా బాయిల్డ్ మిల్లుకు తరలించాలి అని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.నర్సింగ పురం గ్రామం లోని తిరుమల రైస్ మిల్లు ను కలెక్టర్ సందర్శించి ఎటువంటి తరుగు / కోత లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు.చివరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి... తేమ వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన రైస్ మిల్లకు తరలించాలని ప్రతీ కేంద్రం లో సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయ,మరియు తహశీల్దార్ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మేర యువ భారత్ వారి ఆధ్వర్యంలో మూడు మండల స్థాయి క్రీడోత్సవాలు


కొడకండ్ల,నవంబర్ 3మేజర్ న్యూస్ సూర్య : కేంద్ర ప్రభుత్వం, మేరా యువ భారత్ వరంగల్ వారి ఆధ్వర్యంలో కొడకండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కొడకండ్ల, దేవరుప్పుల, లింగాలఘణపురం మండలాల పరదిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందనీ నవయుగ విజన్ యూత్ అధ్యక్షుడు బానోతు వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఈ నెల 4,5తేది లో టీం పెర్లు నమోదు 9959871432ఈ ఫోన్ నెంబర్ ను సంప్రదించాలనీ ఆయన తెలిపారు. క్రీడలు ఈ నెల 7,8తేదీ లలో నిర్వహించడం జరిగిందనీ, ఎంట్రీ పీజ్ లేదనీ, నిర్వహించు క్రీడలు పురుషులకు కబడ్డీ, మహిళలకు టగ్ఆఫ్ వార్, మహాళలకు, పురుషుల కు వందమీటర్ల పరుగు పందెం, మహిళా లకు, పురుషులకు షటిల్ సింల్స్ పోటిలు నిర్వహించడం జరుగుతుందనీ, విజేత కు, రన్నర్ కు కేంద్ర ప్రభుత్వం చే ప్రసంస పత్రాలు, ట్రోఫీలు అందచేస్తున్నారు, ఈ క్రీడలలో 15 సంవత్సరాల నుండి29సంవత్సరాల వయసు వారే పోటీలకు అరుహలన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సమావేశం



తరిగొప్పుల నవంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై మండల సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో అర్హులైన ఇండ్లు లేనినిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లకేటాయింపులు పారదర్శకంగా మంజూరు చేయాలని అన్నారు మరియు మొంతా తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని , ముఖ్యంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి అన్ని హామీలను అమలు చేయాలని అన్నారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి చత్తా చాటాలని, ఈ నెల 6, 7 తేదీలలో కలెక్టర్ ఆఫీస్ ముందు ప్రజా సమస్యలు ముఖ్యంగా రైతు సమస్యలపై భారతీయ జనతా పార్టీ నిరాహార దీక్ష తలపెట్టిన సందర్భంగా మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు యువత పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బంద ప్రసాద్ ,మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రహ్మాచారి, కొన్నెరాజ్ ,మండల ఉపాధ్యక్షులుతలకొక్కుల శ్రీనివాస్ , యువ మోర్చా అధ్యక్షులు చిలువేరి వెంకటేష్ ,కలకుంట్ల రాజేందర్, సాగర్ బూత్ అధ్యక్షులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు పరామర్శ



దంతాలపల్లి,నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కలిసి హరీష్ రావుని పరామర్శించారు. సోమవారం హైదరాబాదులోని కోకాపేటలో ఉన్న హరీష్ రావు ఇంటికి వెళ్లి తన తండ్రి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి వెంట దంతాలపల్లి మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు,మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి, వీరబోయిన కిషోర్ తదితరులు ఉన్నారు

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### - అదనపు కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

భీమదేవరపల్లి, నవంబర్ 03 (మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలం వంగర గురుకుల పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. హాస్టల్‌ను స్వగృహంలా శుభ్రంగా ఉంచుకోవాలని, క్రమశిక్షణ పాటిస్తూ హాస్టల్ జీవన విధానాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. చదువు మార్కుల కోసం కాక జ్ఞానాన్ని సంపాదించడానికి యత్నించాల్సిన విషయం మీద దృష్టి పెట్టాలని సూచన ఇచ్చారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యాన్ని ప్రసాదిస్తూ, పరీక్షల భయం వల్ల నిరుత్సాహానికి లోనుకాకూడదన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైతే ఉపాధ్యాయులు, అధికారులు దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రేరేపించారు. హాస్టల్, క్లాస్‌రూములు, బాత్రూములు వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ప్రభావం ఉన్నప్పటికీ పిల్లలపై దాని ప్రభావం తగ్గించేందుకు తల్లిదండ్రులతో మమకారం పెంచుకోవాలని సూచించారు.



విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, క్రమశిక్షణతో చదివి మంచి విజయాలు సాధించి పెద్ద లక్ష్యాలను చేరుకోవాలని ప్రోత్సహించారు. అనంతరం వంటశాలను పరిశీలించిన కలెక్టర్, భోజన నాణ్యతపై సూచనలు చేసి, సమయానికి భోజనం అందించమని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు శ్రద్ధగా చదవాలని ఆయన విద్యార్థులను ఉత్సాహపరచారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి, ప్రిన్సిపల్ అఫ్రిన్ సుల్తానా, వంగర ఎస్ఐ దివ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్‌ని అందజేసిన చల్లూరి గోపి దంపతులు





కాజీపేట నవంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణం హనుమకొండ–హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న (డెన్కిన్ బాబా) ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో (ఎఫ్ బి హెచ్ హెచ్ ఎస్) ఫ్రెండ్స్ బిగెన్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు చల్లూరి ప్రభాకర్ విశ్రాంత ఆర్టీఎస్ ఉద్యోగి ప్రేమ పూర్వక జ్ఞాపకార్థం వారి కుమారుడు చెల్లూరు ప్రశాంతి గోపి దంపతులు ప్రతిరోజు ప్రార్థనకు మరియు పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడేలా 120 వాట్స్ కొన–12 12" ఇంచుల రెండు స్పీకర్లు గల హై క్వాలిటీ ఎల్ఈడి లైటింగ్ గల ఇన్బిల్ట్ స్పీకర్స్ ఆమ్ప్లిఫైర్ మరియు రెండు మౌత్ పీస్ సెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులైన వెంకటేశ్వర్లు సార్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చల్లూరి గోపి మాట్లాడుతూ నేడు నేను ఈ స్పీకర్ ని స్కూల్ కి అందజేస్తున్నాను అంటే, నాకు డబ్బు ఎక్కువై అందజేస్తున్నట్లు కాదు. నేను ఒక మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన సాధారణ వ్యక్తిని, నేను చిన్నతనంలో విద్యను అభ్యసించే సమయంలో ఎదుర్కొన్న సమస్యలను కొంత వరకైనా నా సహాయ శక్తులతో పేద విద్యార్థులకు దూరం చేసే ప్రయత్నమే ఈ మా నాన్నగారి జ్ఞాపకార్థం గా ఇచ్చే ఈ చిన్న బహుమతి. వీరందరూ కూడా మంచిగా చదివి పెద్దవారై ఉద్యోగాల్లో స్థిరపడ్డాక మీరు సంపాదించింది దాంట్లో కొంత భాగం ఇతరులకు ఉపయోగపడే విధంగా సేవ చేయాలని అన్నారు. అనంతరం ఫ్రెండ్స్ బిగిన్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు భోగి మహేందర్ మాట్లాడుతూ నేను పదవ తరగతి చదువుతున్న సమయంలో నా టెన్త్ ఎగ్జామ్స్ ఈ డంక్ అండ్ బాబా స్కూల్లో సెంటర్ పడింది. అప్పుడే అనుకున్నాను ప్రభుత్వ పాఠశాలలు ఇలా ఉంటాయా అని. కాలక్రమమైన




చదువుకుని ప్రవేట్ ఉద్యోగం చేస్తున్నప్పటికీ నా సహచర మిత్రులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఎంతో కొంత మనకు తోచినంత సహాయం చేయాలని నా ఆలోచనలు నా స్నేహితులకు చెప్పిన వెంబటే.. నా మిత్రులు వెంటనే స్పందించి మనం సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని పేద విద్యార్థుల కోసం ఖర్చు పెడదాం అని ఆలోచనకు వచ్చి. అప్పట నుండి దాదాపుగా కాజీపేట చుట్టుపక్క ప్రాంతాలైన మడికొండ, ధర్మసాగర్, వేలేరు, ముప్పారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే స్కూల్ బ్యాగ్స్, షూస్, స్టడీ మెటీరియల్స్, ఎగ్జామ్ ప్యార్, జామెంట్రీ బాక్స్ లాంటివి ఇస్తూ వస్తున్నాము. కాకపోతే, ఈ డంకిన్ బాబా గవర్నమెంట్ స్కూల్లో మా అందరి సహకారంతో కాకుండా చల్లూరి గోపి తన సొంతంగా వారి నాన్న జ్ఞాపకార్థం ఆమ్ప్లిఫైయర్ని ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడున్న విద్యార్థులు కూడా ఏకాగ్రతతో చదివి పెద్దవారై ఇలాంటి సహాయాలు ఎన్నో చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాఠశాల స్థలం ఒక ఆంగ్లో ఇండియన్ అయినా డెన్కిన్ బాబా అనే అతనిది. ఈ స్థలం పాఠశాల కోసం ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. అప్పటినుండి ప్రభుత్వ పాఠశాల అంటే చాలా తక్కువ మందికి తెలుసు, డెంకన్ బాబా స్కూల్ అంటేనే కాజీపేటలో ప్రతి వ్యక్తికి తెలుస్తుంది. ఈ స్కూల్ ప్రధాన రహదారి పక్కనే ఉండటం వలన ప్రార్థన చేసే సమయాల్లో, పాఠశాల ఇతర కార్యక్రమాలలో, జెండా వందనం కార్యక్రమాలలో, మేము మాట్లాడేది విద్యార్థులకు వినబడేది కాదు. దానికి ప్రధాన కారణం ఈ పాంశాల ప్రధాన రహదారి పక్కనే ఉండడం వలన వాహనాల శబ్దాల వలన. కానీ, నేటి నుండి చల్లూరి గోపి వలన మా విద్యార్థులకు ఈ సమస్య తీరినట్లు అవుతుంది ఈ సందర్భంగా వారికి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తరపున నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో నర్సరీ విద్యార్థులకు ఈ స్పీకర్ సహాయంతో కార్పొరేట్ స్థాయిలో రైమ్స్ చెబుతూ విద్యను బోధిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులకు అందరికీ గుడ్డే బిస్కెట్ ప్యాకెట్లను అందజేసిన గోపి ప్రశాంతి. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బిగిన్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు మహేందర్ విజయ్, హరీష్, రఫీ, గోపి, ప్రశాంతి, శాంతన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జి ప్రసూన, కే జయశ్రీ, వాణి, రమేష్ రావు, జి తిరుపతి, నిర్మల, శ్రీనివాసరావు, సరిత పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



దేవరుప్పుల నవంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన దేవరుప్పుల మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన చిట్టబోయిన మహంకాళి తండ్రి కొండయ్య సోమవారం తన కుటుంబ సభ్యులతో వ్యవసాయ భూమి వద్దకు వెళ్తున్న అని చెప్పి మార్గ మధ్యలో ఉన్న నాగమల్ల అంజయ్య బావిలో ఉరి వేసుకుని మరణించాడు. మృతుడి కూతురు ఇచ్చిన ఫిర్యాదులో మా తండ్రి కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య కూతురు ఉన్నారు.

## బిజెపి పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరదే భీమేష్



బచ్చన్నపేట నవంబర్ 3 మేజర్ న్యూస్( సూర్య) : బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పరదే భీమేష్ బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నా వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజాడి బీరప్ప,సద్ది సోమిరెడ్డి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



బచ్చన్నపేట నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డిఎంహెచ్ఓ మల్లికార్జునరావు సందర్శించారు ఇందులో భాగంగా వార్డులను పరిశీలించి పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్యలను అడిగి తెలుసుకున్నారు,అలాగే ఆస్పత్రిలో మందుల కొరతలేదని అన్ని సౌకర్యాలు కల్పించామని తెలియ జేశారు .ఈకార్యక్రమంలో సిఎస్సి సూపరిండెనేట్ డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్య అధికారి,డాక్టర్ సృజన, ప్రసన్నకృష్ణ, డాక్టర్ సిద్ది సుదర్శన్ రెడ్డి,లక్ష్మి,ఉమ్మా, క్రాంతి స్వరూప్ సలీం,ఫార్మసిస్ట్ శ్రీనివాస్, సుకన్య సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్‌రావును పరామర్శించిన నాగుర్ల వెంకటేశ్వర్లు



పరకాల, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవలే మృతిచెందగా సోమవారం హైదరాబాద్ లోని వారి స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర మాజీ దివ్యాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవా రెడ్డిలు పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కార్మికుల ద్వారా గ్యాంగ్ వర్క్ నిర్వహించిన వాస్కుల శంకర్





కాజీపేట నవంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలంలో గల మడికొండ పరిధిలోని రొట్టెబండ, మడికొండ ప్రాంతంలో వరదన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ అధికారి, కె ఆర్ నాగరాజు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉండడం వలన, వారి ఆదేశానుసారం వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో కలిసి పేరుకుపోయిన చెత్తను, చెట్లను, డ్రైనేజీలను శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వస్కుల నాగరాజు, జిహెచ్ఎంసి జవాన్ మంద అనిల్, శానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, హేమంత్, వల్లపు రవి, వల్లపు కృష్ణ, పెద్దలు ఎత్తరి వెంకటయ్య, వల్లేపు కుమార్, రాపోలు రంజిత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

- బిక్కోజి నాయక్ తండ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్తు లైను ప్రారంభోత్సవం
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



సంగెం, నవంబర్ 03 (మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలో బిక్కోజి నాయక్ తండ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2389, కామన్ రకానికి రూ.2369ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ఉండాలి అని అన్నారు. మొక్కజొన్నలకు క్వింటాలకు రూ 2400 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.నాణ్యత ప్రమాణాలను అనుసరించి వరి మొక్కజొన్నలకు కనీసం మద్దతు ధర పొందాలని సూచించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అనంతరం బిక్కోజి నాయక్ తండ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ లైన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.






# అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను జయప్రదం చేయండి

- గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 3 : నవంబర్ 6న బయ్యారం మండల కేంద్రంలో నిర్వహించే అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు,మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం పిలుపునిచ్చారు.ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఎందరో వీరులు తమ రక్తాన్ని ధారపోసారని,ఆ అమరవీరుల సంస్మరణ సభలు నవంబర్ 1 నుండి 9 వరకు నిర్వహించడం జరుగుతుందని,ఆ కార్యక్రమంలో భాగంగానే నవంబర్ 6న బయ్యారం మండల కేంద్రంలో సంస్మరణ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ,ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,సమ సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పోరాడుతూ గత ఐదు దశాబ్దాలుగా రాజీలేని పోరాటాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహిస్తూ ఉండగా,ఆ క్రమంలోనే తమ విలువైన ప్రాణాలు తృణప్రాయంగా అర్పించారని వారు కీర్తించారు.అందులో ప్రధానంగా బయ్యారం మండలంలో దొరన్న, నంబూరి సీతారామారావు,సుసేనా, తుడుం రామన్న, రామగుండాల అమరవీరులు, ఇర్సులాపురం అమరవీరుల రాజ్యం చేత హత్య చేయబడ్డారు.వేములపల్లి వెంకటప్పయ్య,గడ్డం నరసయ్య, బిల్లకంటి చంద్రన్న,నెమలి రాంబాబు,నేతకాని రామన్న లాంటి ఎందరో అమరవీరులు అనారోగ్యాలతో అమరత్వం పొందారు.వారి ఆశయ సాధనలో పయనించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని వారు అన్నారు. నవంబర్ 6న జరిగే బహిరంగ సభను ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్,ఏపూరి వీరభద్రం, కొదుమూరి నాగేశ్వరరావు, బిరెడ్డి సంగన్న,వీరబోయిన ఐలయ్య, కోనూరు యుగంధర్,ఏనుగుల మురళి,కేసా మునీందర్,నిడికొండ మహేష్,ఊకే శేషు తదితరులు పాల్గొన్నారు.



# వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



గూడూరు నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని రాములు తండ, చిర్రకుంటా తండాల బాధిత రైతులు నకిలీ విత్తనాల ఇచ్చి మోసం చేశారని గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ కు ఫిర్యాదు చేయడంతో.ఈ విషయం పై వ్యవసాయ శాఖ అధికారి జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన కృషి విజ్ఞాన మల్యాల వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ దిలీప్, క్రాంతి లు పొనుగోడు, రాములు తండా, చిర్రకుంటతండ గ్రామాల ఉన్న వరిపంట పొలాన్ని సందర్శించారు. ఈ సం దర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.వరి పంట ను పూర్తిగా పరిశీలించామన్నారు.ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ హైదరాబాద్‌కు నివేదికను అందజేసి, ఈ సిడ్స్ పై పరిశోధన చేసి రైతుకు న్యాయం జరిగేలా ప్రయ త్నం చేస్తామని వారన్నారు, కార్యక్రమంలో వ్యవసాయ సహయ సంచాలకులు మురళి,గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి కే.రాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 3 : మండల కేంద్రంలో సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి కే.రాజు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనీ, రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు.దళారీ వ్యవస్థను రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.యాసంగిలో విత్తనాలు,ఎరువుల పంపిణీ ప్రణాళికను రైతులకు వివరించారు.మొక్కజొన్న,వరి,ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ఫయాజ్,నాగరాజు,రైతులు తగిర సత్తిరెడ్డి,పగడాల శ్రీనివాస్,రాంజీ, విరామల్లు, సతీష్,వెంకటేష్, పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్



పెద్దవంగర, నవంబర్ 3, (సూర్య న్యూస్): ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్ పరిశీలించారు. సోమవారం మండలంలోని కొరిపల్లి, వడ్డేకొత్తపల్లి గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి పంటలను పరిశీలిస్తూ రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో యశస్విని, కొరిపెల్లి మాజీ ఉపసర్పంచ్ వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

# నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే



బచ్చన్నపేట నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో గద్ద కుమారస్వామి అనే రైతు కు సంబంధించిన పంట పొలాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ తో కలిసి మొంథా తుఫాన్ కు నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న బిజేఎల్పీ నేత,బిజెపి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.అనంతరం వారు మాట్లాడుతూ,రైతు పండించినటువంటి పంట చేతికి వచ్చిన తర్వాత మొంథా తూఫాన్ కి పూర్తిగా నీలమట్టం అయింది. అలాగే గ్రామంలో ఎటువంటి పంట నష్టం జరగలేదని అధికారులు ఎన్ మోరేషన్ చేయకుండా ఈ డాటను పంపకపోవడం చాలా బాధాకరం. తీరా ఇక్కడికి వస్తే పూర్తిగా పంట నష్టం జరిగి రైతులు ఇబ్బంది పెడితే కానీ అధికారులు పంపిన దాటలో గ్రామం పేరుగాని రైతు పేరు గాని లేకపోవడం వలన రైతుకు జరిగిన నష్టం ప్రభుత్వాలు ఎక్కడ లేకపోవడం చాలా బాధాకరం. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని ప్రభుత్వం ఒకవైపు చెపుతా ఉంటే కానీ 10 లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని ఎన్నో రైతు సంఘాలు చెబుతున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని ఎకరాల పద్ద నష్టం జరిగిందో జరిగిన పంట నష్ట పరిహారం ఎప్పటిలోగా ఇస్తారో ప్రభుత్వం ఇంకా ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు.కేవలం నష్టపరిహారం ఇస్తామని పేపర్ ప్రకటనలు తప్ప ఇంతవరకు రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా బాధాకరం. మీరు పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఎకరానికి 20000 రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు మీరు ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం రైతులకు నష్టపరిహారం 10,000 ఇస్తారని చెప్పడం ఎంతవరకు సమంజసం,ప్రతి రైతు కు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తా ఉంది. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నిస్వార్ధంగా ప్రతి ఎకరానికి ఎన్మరేషన్ చేయాల్సిందే. మరొకసారి సర్వే చేయించి ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము.అలాగే ఈరోజు సాయంత్రం 4.00 గంటలకు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేక రాయబోతున్నాను.రైతుల ఇబ్బందులు, రైతుల కష్టాలు మీరు రైతులకు ఇచ్చినటువంటి అనేకమైన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదో ఒక బహిరంగ లేఖను ముఖ్యమంత్రికి రాయబోతున్నం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్షినర్సయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలా ఉమరని, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, బల్ల శ్రీనివాస్, బేజడి బీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, చిమ్మాల నరేందర్ రెడ్డి,కురెళ్ళ వెంకన్న, శేసిధర్ రెడ్డి, మరియు మండల నాయకులు పెండం నాగేష్, చక్రపాణి,రమేష్,వెంకటేష్, రాంబాబు ,సాంబయ్య మరియు గ్రామ మండల జిల్లా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి

## - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బసవగానీ శ్రీనివాస్ గౌడ్



లింగాలఘణపురం నవంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా తుఫాను వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ లింగాలఘణపుర్ మండల అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేసారు.లింగాలఘణపురం పరిసర ప్రాంతాల్లో గల పత్తి, మిర్చి,వరి మొక్కజొన్న ,పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా బసవగాని శ్రీనివాస్ మాట్లాడుతూ వాణిజ్య పంటలకు ఒక ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం,వరి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించి తుఫాను బాధిత రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు,రాష్ట్ర ప్రభుత్వం కంటితుడుపు చర్యలు కాకుండా పూర్తిస్థాయిలో రైతులను ఆదుకోకపోతే వ్యవసాయ రంగం అంతరించి పోయే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులకు పంట చేతికి వచ్చే సమయంలో విపత్తుకర తుఫాను వచ్చి రైతులను తీవ్రంగా నష్టపరిచిందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాన్ ద్వారా 11.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా 40-50 వేలు పెట్టుబడిపెట్టగా తుఫాను వారి ఆశలపై నీళ్లు చల్లిందని నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.అలాగే రంగు మారిన పత్తి నీ సీసీఐ కేంద్రాల ద్వారా నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలని తేమ శాతం ఎక్కువగా ఉన్న పత్తి ని కొనుగోలు చేయాలని వారు కోరారు.సొంత భూమి సాగు చేసే వారు నేడు తీవ్రంగా నష్టపోతుంటే కౌలుకు తీసుకొని భూమి సాగు చేసేవారు ఇంకెంత నష్టపోతారో ప్రభుత్వం గ్రహించాలని పరిశీలించి ప్రతి ఒక్క రైతుకు మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సంస్మరణ సభల నిర్వహణ

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 3. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నవంబర్ ఒకటో తారీఖు నుండి వివిధ గ్రామాల్లో సంస్మరణ సభలు నిర్వహించారు. వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది.కామ్రేడ్ దొరన్న స్మారక భవన్ పై దొరన్న కుమార్తె కళావతి జండా ఆవిష్కరించారు.కామ్రేడ్ కొడుకు గంటి యాకన్న స్మారక స్తూపం పై సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ చింత వెంకన్న జెండావిష్కరించారు.రెండవ తారీఖున ఉప్పలపాడులో అమరుడు కామ్రేడ్ గుగులోత్ దేవుల స్మారక స్తూపం పై గుగులోత్ మంగ్య జండా ఆవిష్కరించారు.ఇస్లాపురంలో కామ్రేడ్స్ సింగ్ సత్యనారాయణ. చందమగయ్య. బండారి శ్రీనుల స్మారక స్తూపం పై పడిశాల ముత్తయ్య జండా ఆవిష్కరించారు గౌరి మల్ల లో కామ్రేడ్స్ సురేష్ అన్న. సైదులు.రహీముల స్మారక స్తూపంపై కామ్రేడ్ వజ్జ రామన్న జెండా ఆవిష్కరించారు. కోడిపుంజుల తండలో అమరుడు కామ్రేడ్ సురేష్ అన్న స్మారక స్తూపం పై కామ్రేడ్ బోడ శంకర్ జెండా ఆవిష్కరించారు. పైన జరిగిన సభలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు. పార్టీ జిల్లా నాయకుడు కామ్రేడ్ చింత వెంకన్న పి ఓ డబ్ల్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పద్మక్క మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కామ్రేడ్స్ రామచంద్రుల మురళి. గుండెబోయిన లింగమల్లు. బొల్లం సోమక్క. గుడి బోయిన రమేష్. మంగుభగవాన్. దొడ్డి తిరుమలేష్. దేశెట్టి రవి నూనె లింగయ్య. బోడ లక్ష్మణ్. సత్యం.బండి ప్రభాకర్. కొత్త రామదాసు. వల్లాల బిక్షం.ఎస్ కే మైముద్.నరాల ఐలయ్య .వెంకన్న.రామచంద్రు.హుస్సేన్ కొండ సాయమ్మ. సమ్మక్క రావుల వెంకటమ్మ.అజ్మీర రాజు.గుగులోత్ శ్రీను. రామచంద్రు. మల్లేశం. మాలోత్ బిక్షం కుసిని వెంకన్న.ఏర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు అరెస్టు

## మీడియా ముందు ప్రవేశ పెట్టిన జనగామ పోలీసులు



జనగామ టౌన్ నవంబర్ 3మేజర్ న్యూస్ సూర్య :బైకు దొంగతనాలకు పాల్పడుతున్న సూర్యాపేట జిల్లా చెందిన చెవుల మనోజ్, గొర్ల శివారెడ్డి, ఆరే విజయ్, వీరబోయిన భరత్ నలుగురు వ్యక్తులనుజనగామ పోలీసులు అరెస్ట్ చేశారు.గంజాయి, మద్యం జల్సా లకు అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. నిందితులపై పలు మర్డర్ కేసులు ఉన్నట్టు తెలిపారు. నిందితుల నుండి ఒక కారు ,రెండు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ భరత్ మరియు కానిస్టేబులు కర్ణాకర్ సాగర్ కృష్ణ కుమారస్వామి అభినందించిన డి సి పి రాజమహేంద్ర నాయక్ ఎసిపి పండరి చేతన్ నితిన్.

# కలుపు మందు తాగి వ్యక్తి మృతి



పెద్దవంగర, నవంబర్ 3: (సూర్య న్యూస్) : కుటుంబ కలహాలతో కలుపు మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని పోచారం గ్రామం బద్రు తండాకు చెందిన ధరావత్ సోమని (45) భార్య అనితల మధ్య గత కొంతకాలంగా నిత్యం గొడవ పడుతూ ఉండేవారు పొడవుతో నెల రోజుల క్రితం భార్య తన తల్లిగారింటికి వెళ్లిపోయింది. భార్య లేదనే కారణంతో మందుకు బానిసై రోజు తాగుతూ ఉండేవాడు. మవారం కూడా ఫుల్లుగా తాగి తాగిన మైకంలో కలుపు మందు తాగడంతో కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం కు అంబులెన్స్ లో తీసుకుపోగా మధ్యలోనే చనిపోవడం జరిగింది అతనికి పెళ్లి అయిన కుమార్తె,, ఒక కుమారుడు ఉన్నారు.

# వరద నష్టం పై కాలనీల్లో సర్వే



## – ముంపు కాలనీలో నష్ట వివరాలను నమోదు చేసిన సర్వే బృందాలు

హనుమకొండ, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : మొంథా తుఫాన్ తో బారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీలు ముంపునకు గురికాగా నష్టం వివరాల నమోదుకు చేపట్టిన సర్వే మూడో రోజు సోమవారం కొనసాగింది. సోమవరం ఉదయం నుండి హనుమకొండ, కాజీపేట పరిధిలోని వరద ముంపునకు లోనైన పలు కాలనీల్లో సర్వే బృందాలు ఇంటింటా వివరాలు నమోదు చేశారు. వరద కారణంగా పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారి వివరాలతో పాటు ఇళ్లలోకి వరద నీరు చేరి ఇంట్లోని వస్తువులు, వాహనాలకు కలిగిన నష్టం వివరాలను బాధిత కుటుంబాల నుండి అడిగి సర్వే బృందాలు ఆన్లైన్ యాప్ లో వివరాలను నమోదు చేశారు. సర్వేలో భాగంగా బాధితులకు జరిగిన నష్టానికి సంబంధించిన ఫోటోలను ఆన్లైన్ లో అప్లోడ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన ఆస్తి, ప్రాణ, పంట నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించేందుకు సర్వే బృందాలు కాలనీల్లో వివరాలు నమోదు చేశారు. గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీ, బట్టుపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, కాకతీయ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2 కాలనీలు , రాయపుర, కాపు వాడ, గోకుల్ నగర్, దీన్ దయాల్ నగర్, వీవర్ కాలనీ, కాజీపేట పరిధిలోని నాగేంద్రనగర్ కాలనీ, భగత్ సింగ్ నగర్ కాలనీ, అఫ్జల్ నగర్, ఇతర కాలనీల్లో వరద ముంపు కారణంగా జరిగిన నష్టం పై సర్వే బృందాలు వివరాలు నమోదు చేశారు. వరదలతో జరిగిన నష్టం పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయడం ద్వారా బాధిత కుటుంబాలకు పరిహారం మంజూరు కానుంది. సోమవారం సాయంత్రం సర్వే పూర్తయింది. సర్వే ను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు భావ్ సింగ్, రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు.





# అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చిన బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు





జనగామ టౌన్ నవంబర్ 3మేజర్ న్యూస్ సూర్య జనగామ మండలం లోనీ గానుగుపహాడ్ చిటకోడూర్ వంతెన లు నిర్మించాలని గత రెండు సంవత్సరాల నుండి అధికారులకు,ఎంఎల్ఏ, డిసిసి అధ్యక్షుడు,మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన కూడా బ్రిడ్జి ల నిర్మాణం మొదలు కాకపోవడం తో 21 రోజుల పాటు జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు చేయడం జరిగినది అయిన ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదు ఇటీవల కురిసిన మెంథా తూఫాన్ వల్ల తాత్కాలికంగా వేసిన గానుగుపహాడ్ హుస్నాబాద్ రోడ్డు కొట్టుకుపోయింది చీటకోడూర్ కల్వర్టు ఒక్క పక్క మొత్తం కూలిపోయింది అధికారులు నాయకులు పట్టించుకోక పోవడం తో పాటు ఇటీవల గానుగుపహాడ్ వద్ద అసంపూర్తి గా ఉన్న వంతెన వద్ద కార్ పడిపోయినది ముడి ఇనుము సరుకు తో వెళుతున్న లారీ పడిపోయింది ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా ఎన్ని సార్లు తాత్కాలిక రోడ్లు కొట్టుకుపోయినా పట్టించుకోక పోవడం తో ఈ రోజు గాడిద కు మంత్రుల ఫోటో లు వేసి ఊరేగించి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అడిషనల్ కలెక్టర్ పింకేశ్ కుమార్ కి వినతిపత్రం ఇచ్చిన బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్. ఉపాధ్యక్షుడు బాల్నే ఉమాపతి గౌడ్ శీర్షాసనం వేసి నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమం లోగుగులోత్ శ్రీను,రావుల రఘు, ఎలబోయిన రాజు, కర్ల యెలెందర్ రెడ్డి, గోసుల శ్రీనివాస్,గొంగళ్ళ కుమార్ మరియు యూత్ సభ్యులైన గడ్డం హరీష్,గొల్లూరి మహేష్, జోగు శివ, బొట్ల శివ, బోట్ల శ్రీకాంత్, జేరిపోతుల కార్తీక్, బోట్ల ప్రవీణ్, జోగు మధు, తాండ్ర జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, టై బెల్ట్, నోట్ పుస్తకాల పంపిణీ

దేవరుప్పుల నవంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని బంజర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని, టై బెల్ట్ ల ఏఏపిసి చైర్మన్ పట్టూరి కళ్యాణి లింగమూర్తి, విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను బంజార స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సంఘీ రాములు అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా దేవరుప్పుల మండల ఎంఈవో గుంటిపల్లి కళావతి పాల్గొని మాట్లాడారు. బంజర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన స్పోర్ట్స్ డ్రెస్, టై బెల్ట్, నోట్ పుస్తకాలను అందజేసిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. బంజార ప్రాథమిక పాఠశాల అన్ని రంగాలలో ముందు ఉన్నదని, ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఈ పాఠశాలలోని విద్యార్థులు చదువుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని మాట్లాడుతూ మా విద్యార్థులకు అవసరమైన టై బెల్ట్, నోట్ పుస్తకాలు అందించిన గ్రామస్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నా వంతుగా చిరు సహాయం చేద్దామని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించానని, ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అదేవిధంగా



గ్రామస్థుల చొరవతో పాఠశాల విద్యార్థుల కోసం అవసరమైన నోట్ పుస్తకాలు, టై బెల్ట్ ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు మరెన్నో కల్పించాలని గ్రామస్థులను కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయుడు శంకరయ్య తో పాటు ఏఏపిసి చైర్మన్ పటూరి కళ్యాణి లింగమూర్తి అంగన్వాడీ టీచర్ సుభద్ర పాఠశాల సిసిహెచ్ కందగట్ల యాకమ్మ తల్లితండ్రులు ప్రవీణ్ బిక్షపతి మహేందర్ శ్రీను కృష్ణ చందర్ యాకలక్ష్మి నవనీత అనూష గ్రామస్తులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మనిషికి గుండెలాగానే పాఠశాలకు యూడైస్ ప్లస్ అలాగా పనిచేస్తుంది

## – మండల విద్యాశాఖ అధికారి రాందాస్



నెల్లికుదురు నవంబర్ 3మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని యుడైస్ ప్లస్ పోర్టల్ లో పక్కాగా ఆన్లైన్ చేయాలని మండల విద్యాశాఖఅధికారి ఏ.రామదాసు అన్నారు. సోమవారంమండల కేంద్రంలోనిప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల ప్రధానోపాధ్యాయులకు యుడైస్ ప్లస్ పోర్టల్ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోర్టల్ లోపాఠశాలలలోని మౌలికవసతులు, కావలసిన సదుపాయాలు విద్యార్థుల వివరాలు ఉపాధ్యాయుల వివరాలను పారదర్శకంగా అప్లోడ్ చేయాలని తెలిపారు. యుడైస్ ప్లస్ పాఠశాలకు గుండెకాయ లాంటిదని, పాఠశాలలకు ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు సమకూర్చబడుతాయని, ఆన్లైన్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్ నవీన్ మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్ లు యుడైస్ ప్లస్ లో సమాచారాన్ని అప్లోడ్ చేసే ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జి వాణిశ్రీ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పిలు ఏ భాస్కరరావు,బి.కవిత, జీ కవిత తదితరులు పాల్గొన్నారు.

# రిటైన్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోండి

## – నగర మేయర్ గుండు సుధారాణి
## – కమిషనర్ చాహాత్ బాజ్ పాయి తో కలిసి హన్మకొండ పరిధి కాకతీయ కాలనీలలో పర్యటన



హనుమకొండ నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : ఆక్రమణలకు గురైన నాలా ప్రాంతాల్లో శాశ్వత ప్రతిపాదికన రిటైన్ వాల్ నిర్మాణాలు చేయడానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం హన్మకొండ పరిధి లో వరద ముంపు కు గురైన ప్రాంతాలలో కమిషనర్ చాహాత్ బాజ్ పాయితో కలసి మేయర్ క్షేత్రస్థాయిలో కాకతీయ కాలనీ ఫేస్ 1, 2 ప్రాంతాల్లో పర్యటించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కాలనీ పరిసరాల్లో ఎన్ని గృహాలు వరద ముంపుకు గురైన, వాస్తవ సమాచారాన్ని పక్కా గా నమోదు చేయాలని మేయర్ ఎన్యూమరేటర్ లకు సూచించారు. ఈ ప్రాంతంలో గల ప్రధాన నాలా జిల్లాస్థాయి కమిటీ ప్రతిపాదించిన విధంగా విస్తరణ చేయాలని తెలిపారు. భౌతికంగా పరిశీలించి నాలా ఆక్రమణ లు ఉంటే గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నగర పర్యటనలో ఆదేశించిన విధంగా అట్టి అక్రమాలను తొలగించి శాశ్వత ప్రతిపాదికన నాలా వెంట రిటైన్ వాల్ నిర్మించేలా చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద ఆనంద్ ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ సంతోష్ బాబు, ఏ ఈ హరికుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వరంగల్ టౌన్ నవంబర్ 3 ,మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ నగరంలోని శంభునిపేట లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009-2010 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. 15 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం వేడుకల్లో కలుసుకొని తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. తమకు పాఠాలను బోధించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమ్మేళనాలు ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ఇనుమడింప చేయడానికి ఉపయోగపడతాయన్నారు. లక్ష్యసాధనకు పూర్వ విద్యార్థులు శ్రమించాలని కోరారు. పూర్వ విద్యార్థులు తమ తమ పిల్లలకు మంచి చదువును అందించాలని, వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జీవిత ప్రయాణంలో ఎదురైన సమస్యలను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, ఉపాధ్యాయులు బండ రవీందర్, పెరుమాండ్ల సాంబమూర్తి, భాస్కర్, రవీంద్రబాబు, తిరుపతి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి



నెల్లికుదురు నవంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రానికి చెందిన బందారపు ఉపేందర్ గద కొద్దికాలంగా అనారోగ్యంతోఇబ్బంది పడుతూచికిత్స పొందే క్రమంలోప్రభుత్వం అందించే సహకారంసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుసోమవారం మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి నివాసంలోఆయన చేతుల మీదుగా లబ్ధిదారులుబందారపు ఉపేందర్ లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్నారు. అనంతరం లబ్ధిదారుడు ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఈ సహకారం అందేలా చేసినందుకు ఎంపీ బలరాం నాయక్,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ లకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల జగన్, బందారపు వేణు,గుగులోతు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించిన అధికారులు





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 3. బయ్యారం మండలంలోనీ ఇర్సులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోనీ 14 బేస్మెంట్ లెవల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం మండల తహశీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ దీపిక సోమవారం పరిశీలించారు.అదేవిధంగా ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను కూడా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం శుభ్రంగా,రుచిగా తయారు చెయ్యాలని,పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని,మరుగుదొడ్లను ప్రతి రోజూ రెండు సార్లు శుభ్రం చేయాలని వార్డెన్ లాలయ్య,స్కావేంజర్ లను ఆదేశించారు. యంపిఓ చంద్రమోహన్,ఆర్ఐ సందీప్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పిఈటీ వాలు, ఈజీఎస్ ఏపిఓ నరేష్,గ్రామ రెవిన్యూ అధికారులు,పంచాయతీ సెక్రటరీతదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావును కలిసిన వీరేష్ రావు



పరకాల, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతిచెందగా పరకాల బిఆర్ఎస్ యువ నాయకుడు వీరేష్ రావు హరీష్ రావును కలిసి పరామర్శించారు

# మత్తడి ప్రాంతం లో బ్రిడ్జి నిర్మాణానికి

# ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ తో కలిసి శివ నగర్, చిన్న వడ్డేపల్లి, రామన్న పేట ప్రాంతాల్లో పరిశీలన**



వరంగల్ టౌన్, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : చిన్న వడ్డేపల్లి ప్రాంతం లోగల మత్తడి ప్రాంతం లో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ పరిధి లోని శివ నగర్ పల్లవి హాస్పిటల్ ప్రాంతం, చిన్న వడ్డేపల్లి చెరువు, రామన్న పేట గాంధీ బొమ్మ ప్రాంతం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భం గా మేయర్ వరంగల్ శివనగర్ ప్రాంతంలో పర్యటించి ఇక్కడ నిర్మించిన డక్ట్ ను పరిశీలించి మాట్లాడుతూ భారీ వర్షం వల్ల వరద నీరు గమనాన్ని మార్చుకొని( డైవర్ట్ అయి) కాలనీలోకి చేరడం జరిగిందని, అసంపూర్తి గా ఉన్న డక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేసి నీటిని డక్ట్ లోకి పంపించాలని అధికారులకు సూచించారు. చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో పర్యటించి మాట్లాడుతూ చెరువు యొక్క నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందని ఈ పరిస్థితిని నివారించేందుకు ఏలాంటి చర్యలు తీసుకోవాలో ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఇరిగేషన్ అధికారులు వాస్తవ సమాచారాన్ని తెలియజేస్తూ చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో వరద నీటి ప్రవాహం ఎక్కువ కావడం తో మత్తడి వైపు కాకుండా వేరే ప్రాంతంలో అధికారులు ఎల్ బి నగర్ ప్రాంతం ఒక ప్రత్యేక మార్గాన్ని( తూము) ఏర్పాటు చేశారని దీనివల్ల భారీ వర్షం నమోదు అయ్యే క్రమం లో సమీపం లో ఉన్న కాలనీ లతో ముంపుకు గురి అవుతున్నాయని ఇట్టి చర్యను అరికట్టడానికి



మేయర్ కమిషనర్లు అధికారులతో చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నివారణ కోసం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి అధికారులతో సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. చిన్న వడ్డేపల్లి చెరువు మత్తడి వద్ద బ్రిడ్జి పునర్ నిర్మించడం తో పాటు విస్తరణ చేయాల్సిన అవసరం ఉంటుందని ఇందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ ప్రాంతం లో కొన్ని డ్రైన్ లు పొంగి రోడ్లమీద మురికి నీరు ప్రవహిస్తుందని ఏ ప్రాంతాలలో ఈ పరిస్థితి లు ఉన్నాయో గుర్తించి సమగ్ర సమాచారాన్ని అందజేయాలని అధికారులకు సూచించారు. ముంపు ప్రాంతాల్లో శానిటేషన్ పనులను నిర్వహించాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం అందించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను న్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని మేయర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హత కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎం హెచ్ ఓ డా.రాజేష్ ,ఈ ఈ సంతోష్ బాబు, ఇరిగేషన్ ఈ ఈ కిరణ్, ఏ సి పి ప్రశాంత్ ,ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను పాల్గొన్నారు.



# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

**- విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి**

గీసుగోండ నవంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని నంద నాయక్ తండా,దశ్రు తండా,గ్రామపంచాయతీ పరిధిలోని సింగ్య తండా గ్రామాల్లో గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు మరియు విద్యుత్ లైన్ లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్యుత్ సౌకర్యం కీలకమని అన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు.మండల కేంద్రలో 2012 ఇండ్లకు,9 ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ సరఫరా అందనుందని తెలిపారు.





# పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర ను పొందాలి

**- భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందిస్తాం**

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**







పరకాల, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు లు అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు. 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి 12 క్వింటాలు కొనుగోలు చేసేలా రైతుకు సహకరించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించేలా సహకరించాలని అధికారులను కోరారు. అంతకుముందు కనీస మద్దతు ధర పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చన



పరకాల, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం స్వామివారికి లక్ష బిల్వార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దాతలు గందె సదానందం, జగత్ లక్ష్మి



ఆధ్వర్యంలో అర్చకులు కోమాళ్ల పల్లి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష బిల్వార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మహా రుద్రయాగ సమితి అధ్యక్షులు ఎర్ర లక్ష్మణ్, మహా రుద్రయాగ సమితి కన్వీనర్ గందె రవి, ఆముదాలపెల్లి అశోక్, పోతురాజు వెంకట్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ను అభినందించిన అధికారులు



పరకాల, నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్నటువంటి డాక్టర్ బి. సంతోష్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణి, కళాశాల విద్య కమిషనర్ ఎ.దేవసేన లు అభినందించారు. డాక్టర్ బి. సంతోష్ కుమార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూరులో ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో గేల్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వారి సహకారంతో నాలుగు కోట్లు మంజూరు చేయించి నూతన కళాశాల భవనాన్ని నిర్మించినందుకు అలాగే ప్రస్తుతం పరకాలలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కృషి చేయడమే కాకుండా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచడంతోపాటు వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నందుకుగాను అక్టోబర్ 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ సమావేశంలో డాక్టర్ బి. సంతోష్ కుమార్ ను అధికారులు ప్రశంసించి, అభినందించారు. అంతేకాకుండా కళాశాల అభివృద్ధికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినారని ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ తెలిపారు.



# ఎస్సైగా పదోన్నతి పొందిన ఏఎస్ ఐ సాంబరెడ్డి



జనగామ టౌన్ నవంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : జనగామ పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న మాదిరెడ్డి సాంబరెడ్డి ఎస్సై గా పదోన్నతి పొందారు. ఇందులో భాగంగా వరంగల్ సిపి ఎస్ఐ మాదిరెడ్డి సాంబరెడ్డి కి స్టార్స్ పెట్టీ అభినందించారు. జనగామ లో మూడు సంవత్సరాలు గా ఏఎస్సై గా విధులు నిర్వహించి తిరిగి ఇదే స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు తీసుకోవడం గొప్ప విషయమని సీఐ సత్యనారాయణ రెడ్డి కొనియాడారు ఈ సందర్భంగా సాంబ రెడ్డి శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తీసుకున్న చట్టపరమైన చర్యలను సక్రమంగా నిర్వహిస్తాను అని తెలిపారు . ఈసందర్భంగా జనగామ పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు సిరికొండ పరామర్శ





టేకుమట్ల నవంబర్03 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో మాచర్ల రమణయ్య, శెట్టి శైలజ, ఆశిరెడ్డిపల్లిలో చిలుక ఓబెలు, గర్మిళ్ళపల్లి లో బీఆర్ఎస్. సినియర్ నాయకుడు ఏర్కారి నర్సింగరావు తల్లి కౌంసల్యలు ఇటీవల మృతి చెందగా సోమవారం ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి మృతుల ఇంటికి కుటుంబ సభ్యులను పరమార్శించారు. అంతకు ముందు పెద్దంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు కన్నూరి హరికృష్ణ కుమారుడి మొదటి పుట్టిన రోజు వేడుకలకు హజరై చిన్నారిని ఆశీర్వదించాడు. ఆయన వెంట బీఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యాక్షుడు బొడ్డు సదానందం. ఆరోజు వరదచారి, బొల్లు రమాణారెడ్డి, సమ్మిరెడ్డి, పొన్నం చంద్రయ్య, చిటికెల సంతోష్ రెడ్డి, సర్వర్, బందెల శ్రీను, మచ్చ రాజయ్య, లక్ష్మణ్ రావు, శాస్త్రాల తిరుపతి, ఎలుకటి రాజయ్య, బండి ప్రసాద్, సురేష్, జక్కుల కిరణ్, నిమ్మల స్వామి, ఎల్లస్వామి, ప్రభాకర్, గట్టు రవి, తదిరులు పాల్గొన్నారు.

# ఈనెల 8,9 న జరిగే పౌరహక్కుల సంఘం మూడవ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయండి

## - పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్



హనుమకొండ, నవంబర్ 3, మేజర్ న్యూస్, ఈనెల 8,9 న హైదరాబాద్ లోని సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో జరిగే పౌర హక్కుల సంఘం మూడవ రాష్ట్ర సభలను విజయవంతం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి. లక్ష్మణ్ పిలుపు నిచ్చారు. సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతీఊ పౌర హక్యుల సంఘం గత ఐదు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ లోనూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ బలమైన పౌర హక్కుల ఉద్యమాన్ని నిర్మిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న ఉద్యమం తీవ్ర నిర్బందాన్ని ఎదుర్కొంటూనే ప్రజలతో కలిసి హక్కుల ఉద్యమాన్ని నిర్మించడంలో ముందు వరుసలో ఉన్నట్లు చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 లో పేర్కొన్న జీవింతే హక్కు స్ఫూర్తిని ఎన్ కౌంటర్ పేరుతో కార్యకర్తలను హత్తం చేస్తున్న స్థితి ని ఆనాటి నుండి నేటి వ రకు వ్యతిరేకిస్తునే ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిద్దామని, జీవించే హక్కును కాపాడుకుందామన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామి పూజలో డిసిపి దంపతులు







జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 03 మేజర్ న్యూస్): జనగామ జిల్లా గుండ్లగడ్డలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పుణ్యదంపతులు పాల్గొన్నారు. గణేశుడి పూజతో ప్రారంభమైన ఈ పూజ అనంతరం కార్తీక మాసం ఆకాశ జ్యోతి వెలిగించి, అనంతరం శ్రీ ఉమామహేశ్వర స్వామి హారతిలో పాల్గొన్నారు. అయ్యగారు గంగు సాంబమూర్తి శర్మ గారు డీసీపీ రాజమహేంద్ర నాయక్ దంపతులకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా పంతులు ప్రభాకర్ రావు, శ్రీకాంత్ చారి, సాయి ఆంజనేయులు, కిట్టు, హైమా, భువన,రాణి,జ్యోతి తదితరుల భక్తులు పాల్గొన్నారు.